Regd. No H. NL. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

విడి ప్రతి 50 పైసలు

శుక్రవారం 22-2-1980

M. B. B. S (Entrance)
B. E. & B. Tech (Entrance)
In 1979, We sent
96 Candidates
and got
14 Seats

**Raju Tutorials**
Phone : 1843
H. O. : Near V. R. College
Nellore.
B. O. : Opp. Fish Market
Nellore.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 8

Grams XEROX
జెరాక్స్ (ఫోటోస్టైట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649

Rin. డి. సి. హరిబాబు

రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

# అసమ్మతి వర్గీయులకు పి. వి. రక్షణ లభిస్తుందా?

విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, హోం మంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారలరాకవల్ల, వారికి ఊరేగింపులు విందులు తప్ప, ఈ వారంలో హైదరాబాదులో రాజకీయ కార్యకలాపాలేమీ లేవు. అస్వస్థుడుగా వున్న ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ల సలహామీద ఏ బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనకపోయినా, పి. వి. స్వాగత సత్కారాల్లో మాత్రం పాల్గొన్నారు. మొన్నటి వరకు ఎడమొగం పెడమొగంగా వున్న ఈ నాయకులు చిన్న విమానాశ్రయంలో ఒకరినొకరు ఆప్యాయంగా కౌగలించుకోవడం విశేషమేమరి! కేంద్ర మంత్రుల గౌరవార్థం రెండు విందులు, ఒక గార్డెన్ పార్టీ జరిగాయి. న్యాయశాఖామాత్యులు శ్రీ శివశంకర్ కూడా పాల్గొన్నారు.

నరసింహారావుగారిరాక అసంతృప్తి వర్గీయులలో కొత్త ఉత్సాహాన్ని కల్గించినట్లుంది. తమకొక 'దిక్కు' దొరికిందనే

**మా హైదరాబాదు విలేఖరి**

ధైర్యం వారి ఉత్సాహానికి కారణమై వుండవచ్చు. ఇందిరాగాంధీ అధికారానికి రాక ముందు, తాను విదేశాంగ మంత్రి కాక ముందు నరసింహారావుగారు అసంతృప్తి వర్గీయులకు అండగా వున్న నాయకుడు. ఆయనా చెన్నారెడ్డి వ్యతిరేకి కావచ్చుకాని, చెన్నారెడ్డికి ఆయనవల్ల ఎటువంటి అపకారమూ జరగలేదు. అసంతృప్తి వర్గీయులు చెన్నారెడ్డిమీద కత్తికట్టారు. నాయకత్వం మారాలన్నారు, అవినీతిని గూర్చి ప్రతిపక్షంవారికంటే ఎక్కువగా ఆందోళన చేశారు. బహిరంగ తిరుగుబాటుకే పూనుకున్నారు. తమ ఉద్యమానికి పి. వి. సహాయపడగలరనుకున్నారు. కాని ఏమీ జరగలేదు. అంతరంగికంగా పి. వి. వైఖరి ఏ విధంగా వుండిందో, ఆయన కార్యకలాపాలు విపక్షంగా వుండినాయోగాని, ఇందిరా కాంగ్రెస్ ఏకైక ముఖ్యమంత్రిగా డాక్టర్ చెన్నారెడ్డి అనివార్యుడుగా వుండినాడు కాబట్టి, అతన్ని ఎవ్వరూ ఏమీ చేయలేక

—కొరవ 7 వ పేజీలో

# కొత్తగా అల్లూరు
## ఇందుకూరుపేట విరమణ- వెంకటాచలం అవతరణ?

జిల్లాలోని తాలూకాల - సమితుల పునర్వ్యవస్థీకరణ విషయంలో శాసనసభ్యుల అధికార్ల సమావేశం 22 తేది హైదరాబాదులో జరగబోతున్నది. అస్వస్థతవల్ల ముఖ్యమంత్రి పాల్గొంటారో లేదోకాని, రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి మాత్రం పాల్గొంటారు.

ప్రభుత్వ ఆలోచనలో వున్నదాన్ని బట్టి అల్లూరును ప్రత్యేకంగా తాలూకా చేసే ప్రతిపాదనొకటి వున్నట్లు తెలుస్తున్నది. బుచ్చి. కోవూరు, కావలిలోని కొన్ని గ్రామాలను కలిపి, అల్లూరును తాలూకా చేయాలనేది సంకల్పం. అంటే ప్రస్తుతపు కోవూరు తాలూకా మూడు తాలూకాలు కాబోతున్నదన్నమాట. బుచ్చిలో ఆత్మకూరు, వింజమూరు గ్రామాల కొన్ని కలవవచ్చు. అప్పుడు కోవూరు పై కాల్యంలో అతిచిన్నదై పోతుంది. ఏదైనా భౌగోళికంగా సమన్వయంగా

**జిల్లాలో 16 తాలూకాలు**

వుండాలని, ఆక్షేపణలకు అతీతంగా వుండాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుంది.

ప్రస్తుతపు కోవూరు తాలూకాను బుచ్చి

—కొరవ 7వ పేజీలో

You are requested to attend
on 28-2-80
between 9 & 10 A. M. at the opening
of
RAJENDRA STEEL HOUSE
(Whole Sale) Phone : 1101
14/67, KAPU STREET, NELLORE-1

రాజేంద్ర స్టీల్ హౌస్
(హోల్ సేల్) ఫోన్ : 1101
కాపువీధి – నెల్లూరు-1.
వారి
నూతన వ్యాపార ప్రారంభోత్సవము
తే 28-2-80 ది
ఉదయం 9 నుండి 10 గం|| లోపల జరుగును.
తాము విచ్చేయ ప్రార్థన.

.... తమ రాకకు ఎదురు చూచువారు ....
జయంతిలాల్ గోవాని
కాపువీధి - నెల్లూరు-1.

కిషోర్ వైన్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు.
(అంబుజా మోటార్ వర్క్స్ ప్రక్కన, దర్గామిట్ట)

★

ప్రారంభకులు
శ్రీ ఆనం వివేకానందరెడ్డి

★

ఫిబ్రవరి 28 తేది గురువారం
ఉదయం ప్రారంభమవుతున్న
శుభసందర్భంలో హృదయపూర్వక
శుభాకాంక్షలు

ఎ. పద్మనాభరెడ్డి, డి. బాలసుబ్రహ్మణ్యం రెడ్డి.

# ఊసరవెల్లి రాజకీయ వాదులను పార్టీనుండి బహిష్కరించాలి!

రెవిన్యూమంత్రి శ్రీ ఎ. జనార్దనరెడ్డి 14 తేది నుంచి నాలుగు రోజులపాటు జిల్లాలో పర్యటించారు. 14 తేదీ తిరుపతి నుంచి వాకాడువచ్చి, ఆరోజంతా అక్కడే గడిపారు. 15 తేది మధ్యాహ్నం వెంకటరెడ్డినగర్, వెంకన్నపాళెం, నరసాపురం, మైపాడు; 16 తేది సూర్యగ్రహణంరోజు వాకాడులోనే మకాం; 18 తేది దుగరాజపట్నం, చెందోడు, మనుబోలు, సర్వేపల్లి, నెల్లూరు, బుచ్చిరెడ్డిపాళెం, కోవూరులలో పర్యటించి, రాత్రి హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ ఎక్కారు.

కార్యక్రమ వివరాలకు పోయేముందు ఒకమాట.

పార్లమెంట్ ఎన్నికలతర్వాత జనార్దనరెడ్డిగారు నెల్లూరుకురావడం ఇది నాలుగవ సారి. ఈ ఒకటిన్నర నెలలో ఆయన తొమ్మిదిరోజులు ఇక్కడే గడిపారు. మంత్రి అయిన కొత్తల్లో అనుకొంటాము, నెలకోసారి మాత్రమే జిల్లాకు వచ్చిపోతానని జనార్దనరెడ్డిగారు ఆమధ్య ఒకసారి ప్రకటించారు. అప్పట్లో ఆ పద్ధతి బాగుందని అనుకున్నాం కూడా. అయితే ఎందువల్లనో ఈ మధ్య ఆయన దానికి స్వస్తిచెప్పినట్లున్నారు. జిల్లామంత్రిగా ఆయన నెల్లూరుకు వస్తూపోవడం అవసరమే. దానివల్ల జిల్లా ప్రజలు మంత్రితో తమ కష్టసుఖాలు స్వయంగా చెప్పుకొనే అవకాశం లభిస్తుంది; ఆయనకూ జిల్లాతో సన్నిహిత సంబంధాలు ఏర్పడుతాయి. అయితే ఆ రాకపోకలు పదేపదే జరిగితే అధికార్లకు ఇబ్బంది; ప్రజలకు అలుసు.

**జిల్లాలో జనార్దనరెడ్డి పర్యటన**

ఇక, ఈ ఉపోద్ఘాతం వదలి అసలు కార్యక్రమంలోకిపోదాం. 15 తేది మధ్యాహ్నం, నెల్లూరు శివార్లలోని వెంకటరెడ్డి నగర్‌లో జనార్దనరెడ్డి ఒక ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపించారు. ఆ సభకు ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షించారు. అక్కడ విశేషాలేమీలేవు. తర్వాత, నెల్లూరుతాలూకా వెంకన్నపాళెం పల్లిపుపాళెంలో తుఫాను రక్షితభవనానికి ప్రారంభోత్సవం.

జిల్లాలో ప్రారంభోత్సవం చేయవలసి ఉంటున్న తొలి తుఫాను భవనం ఇది, కోవూరుతాలూకా ఇస్కపల్లి పట్టపుపాళెం, కావలితాలూకా కట్టావారిపాళెంలలో కూడా రెండు భవనాలు పూర్తి అయ్యాయికాని, ఇంకా వాటికి 'మంత్రి వర్యుల సుహస్తాల స్పర్శాభాగ్యం' కలుగలేదు. వెంకన్నపాళెం భవనానికి లక్షరూపాయలు ఖర్చయిందట. అందులో 80 శాతం రెడ్‌క్రాస్ సంస్థ భరించింది. పెట్టుబడి ఎవరిదైతేనేమి, భవనంమాత్రం దిట్టంగావుంది. రెండంతస్తుల గుండ్రటి కట్టుబడి. పైకి ఎక్కి చూస్తే, చుట్టూ తాటితోపు - దూరాన సముద్రం. కమనీయమైన దృశ్యం అది.

ఈసభకు ఎమ్మెల్యే శ్రీ పి. వి. శేషారెడ్డి అధ్యక్షించారు. ఎమ్మెల్యే పెంచలయ్య, తన నియోజకవర్గంలో శ్రీ వాసుదరెడ్డి ద్రోహంచేశారని లేకుంటే తనకు రెండు లక్షల మెజారిటీ వచ్చేదని, అటువంటి పార్టీద్రోహి 'రియల్ కాంగ్రెస్' పేరిట

—కొరవ 11 వ పేజీలో

# మామిడి

## కొమ్మదొలుచు పురుగు నివారిస్తే కాపు బాగా కాస్తుంది!

మామిడి తోటల పెంపకంలో అతి ప్రమాదకరమైన కొమ్మతొలుచు పురుగు (Mango stem Borer) వలన రైతులు మంచి ఫలితాలను పొందలేకపోవడమేగాక ఎన్నో సంవత్సరాలు కష్టపడి పెంచిన తోటలనుకూడ ఈ పురుగు వల్ల నాశనం చేసుకుంటున్నారు.

మామిడితోటలు పెంచే అన్ని ప్రాంతాలలోనూ ఈ పురుగు విస్తారంగా ఉంటుంది. పరిశోధనా ఫలితాల ప్రకారం ఈ పురుగు మామిడిపంటకు దగ్గర దగ్గర 50 శాతం వరకూ నష్టాన్నికలుగచేస్తుంది. సంవత్సరమంతా ఇది చెట్టునాశించి ఉంటుంది. అయినప్పటికి ముఖ్యంగా మార్చినుంచి మేనెల వరకు మరియు సెప్టెంబరునుంచి అక్టోబరు వరకు ఈ పురుగు ఎక్కువ నష్టాన్ని కలుగచేస్తుంది. ఈ పురుగుకు ఎదురునిచ్చే మామిడిరకాలను ఇంతవరకూ ఎక్కడా రూపొందించలేదు. ఇది మామిడిచెట్లనేగాక బూరుగ, మునగ, అత్తి మరియు జామాయిలు (యూకలిప్టస్) చెట్లనుకూడా నాశనంచేస్తుంది.

పిల్లపురుగులు (grober) మరియు పెద్దపురుగులు (Adults) రెండునూ చెట్లను నాశనం చేస్తాయి. పెద్దపురుగు శరీరం నలుపు నిమ్మటువర్ణముతోకూడి పైభాగంలో రెండు లేక మూడు పసుపుపచ్చని మచ్చలు కలిగిఉంటుంది. ఇది తలముందు భాగంలో శరీరం కంటే పొడవైన మీసాలను (Antennac) కలిగిఉంటుంది. ఆడపురుగు చెట్టుకాండంమీద ఉండే బెరడును అర్ధచంద్రాకారంగా తొలిచి ఒక్కొక్క గ్రుడ్డును వేరువేరుగా పెడుతుంది. ఈ గ్రుడ్లనుంచి 7 నుంచి 10 రోజులలో పిల్లపురుగులు ఉత్పత్తి అవుతాయి. వీటి వల్ల చెట్టుకు అమితంగా కీడు కల్గుతుంది. పొదగబడిన వెంటనే ఈ పిల్లపురుగులు కొమ్మలలోనికి దొల్చుకొనిపోయి లోపలి భాగాలన్నింటినీ తినివేయడం ప్రారంభిస్తాయి, దీనివల్ల వ్రేళ్ళనుంచి పోషకపదార్థాలు చెట్టుపైభాగానికి సరఫరాకావడం

ఎ. మహేశ్వరరెడ్డి
ఐ. పి. రమణారెడ్డి
(తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం కోయంబత్తూరు)

ఆగిపోతుంది. అందువల్ల క్రమేపి మొత్తం చెట్టువాడిపోయి, ఎండిపోవడం సంభవిస్తుంది. పిల్లపురుగులు లోపలి భాగాన్ని తినివేయడం మిగిలిన పిప్పిని బయటకు నెట్టివేస్తాయి. ఈపిప్పిని మనం చెట్టుక్రింది భాగంలో గుర్తించవచ్చు.

### నివారణ

ఈ పురుగు నివారణకు అనేకపద్ధతులు రూపొందించారు. కాని ఏ పద్ధతికూడా ఈ పురుగును పూర్తిగా నిర్మూలించలేకపోయింది. వీటన్నింటిని మనస్సులోఉంచుకొని ఒక శాస్త్రీయ పద్ధతిని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు ఇటీవలనే రూపొందించారు. దీనిప్రకారం చెట్టు ప్రధానకాండం పైభాగంలో 7.5x7.5 సెం.మీ. పరిమాణంలో బెరడును జాగ్రత్తగా తీసివెయ్యాలి. బెరడును తీసివేసిన ప్రాంతంలో బ్యాండేజి గుడ్డ ఉంచి, దీనిమీద 10 మి. మీ. 'నువక్రాన్' అనే మందును జాగ్రత్తగా పొయ్యాలి. పిదప ముందుతీసిన బెరడును తిరిగి అదేభాగంలో దానిపై అమర్చి తాడుతో కట్టివేయాలి. తర్వాత బంకమన్నును ముద్దగాచేసి ఈ బెరడుమీద, చెదురుచుట్టూ పూయాలి. ఈ మందు ఆవిరిరూపంలో చెట్టుఅన్నిభాగాలకు ప్రసరించి కాండము, కొమ్మలలోపలవున్న అన్ని పురుగులను చంపివేస్తుంది. ఈ పద్ధతి అవలంబించిన 10 లేక 15 రోజులలో ఫలితాలు కన్పిస్తాయి. ఈ మందు 70 నుంచి 80 శాతం వరకు కొమ్మతొలుచు పురుగులను నాశనం చేయడమే గాకుండా మామిడినాశించు మరో ముఖ్యమైన దీపపు పురుగులనుకూడా 50 శాతం వరకు నిర్మూలిస్తుంది.

ఈ పద్ధతిని అవలంబించడంలో ఒక ముఖ్యమైన అంశం మనరైతులు గుర్తించుకోవలసివుంది. అది ఏమిటంటే 'కాయలు ఇంక రెండునెలల వ్యవధిలో కోయబోతూ ఉండగా ఈ పద్ధతిని అవలంబించరాదు'. ★

కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్
వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరి

National
సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

సంగీతమే ఊపిరిగాపుట్టి, సంగీతానికి ఊపిరిపోసిన మహత్తరచిత్రం

# శంకరాభరణం

'అమృతవర్షం అనుదినమూ రాదు. దేవ దేవుడు సైతం యుగానికో మారు మాత్రమే అవతరిస్తాడు.'' అన్నాడొక కవి. అతిర సత్యమది.

పుట్టి బుద్దెరిగి ఎన్ని సినిమాలు చూడలేదు; దేశ, విదేశ భాషల చిత్రాలెన్ని వందలు చూడలేదు రకరకాల పురస్కారా లందుకొన్న చిత్రాలెన్నింటిని చూడలేదు; అందులో ఎన్ని మన కంటికి, చెవికి మనసుకు, ఆత్మకు విందుచేశాయి? మనల్ని రసజగత్తున ఓలలాడించాయి? మనలో నిద్రాణమైవున్న ఉన్నత సంస్కారాన్ని, ఉత్తమమైన అభిరుచిని, ఉదాత్తమైన కళాభిజ్ఞతను మేలుకొలిపాయి అన్న ప్రశ్నను వేసుకొంటే పైన పేర్కొన్న కవి వాక్కులోని కఠోర సత్యమే ప్రత్యుత్తరంగా మిగులుతుంది.

తెలుగుగడ్డన పుట్టిన మనం గర్వించదగ్గ కళాఖండాలు విశ్వచలన చిత్రరంగంలో మహావుండే ఓ అరడజనుంటాయేమో. బియ్యా, దేవులపల్లి, సాలూరి, భానుమతి- యీ నల్గురి ప్రతిభాస్రవంతి సంగమంగా వెలసిన మల్లీశ్వరిని తెలుగు ప్రేక్షకుడు జన్మాంతమూ మరువలేడు. అలాగే తన నటనాకౌశలంతోనూ, గాత్ర మాధుర్యంతోనూ త్యాగబ్రహ్మ జీవితాన్ని మహానుభావుడు చిత్తూరు నాగయ్య తెనుగు తెరకందించినతీరు తెనుగువారి స్మృతి పేటికలో ఓ అమూల్యస్మృతి. ఇన్నాళ్ళకు మళ్ళీ మన పుణ్యవరిపాకాన సంగీతమే ఊపిరిగా బుట్టి, సంగీతానికే ఊపిరిపోసిన మహత్తర చిత్రమొకటి మనముందు నిలుచున్నది. ఆ చిత్రమే 'శంకరాభరణం'. పేరే తెలుపుతున్నది, సాంప్రదాయికమైన కర్ణాటక శాస్త్రీయ సంగీతంపట్ల నానాటికి ఆధునిక సమాజంలో కొరవడుతున్న

రసిక్

శ్రద్ధాభిమానాలను, ఆరాధనాభావాన్ని పునరుద్ధరించడమే చిత్రంలోని ముఖ్యోద్దేశ్యమని. అది అతిరాలా నెరవేరడమేకాదు. ఈచిత్రంద్వారా ఎన్నో మేళ్ళుచేకూరినాయి.

భారతీయ కళాకారుడు తన కళోపాసననే భగవదుపాసనగా ఎలా భావించగల్గుతున్నాడు? పాడలేనిరోజే తనకు పాడు రోజుగాని వస్తువున్నరోజు కాదనే భావన తనకళతో తానెంత తాదాత్మ్యం చెందిన వానికి సిద్ధిస్తుంది? ఒక మహావ్యక్తిత్వమైన కళాకారునిలోని సరస్వతీమూర్తికి స్పందించే, ద్రవించే శక్తిగల రసహృదయము మెలా సాష్టాంగవందనం గావిస్తుంది, ఎలా తన సర్వస్వాన్నీ అర్పించి పూర్ణాహుతికి సిద్ధపడుతుంది? 'లోకేశ్వరునికితప్ప లోకానికి నేను భయపడను' అన్న ఆత్మవిశ్వాసంగల వ్యక్తులెందరుంటారు? నూరుతున్న లోకంతోనూ, ఆ లోకం కూసే కాకికూతలతోనూ తమకు నిమిత్తం లేదను కొని, తాము నమ్ముకొన్నకళే తమను ముక్తిపథంలో నిలబెడనే భావనతో తమ సహజాతిర్వం చెడకుండా, వీడకుండా మనుగడ సాగించే మహనీయు లెందరున్నారు? మన సాంప్రదాయిక కళల్లోని మహత్తరశక్తిని, పరమార్థాన్ని అర్థంచేసుకొనేందు కావగింజంతైనా మనం ప్రయత్నించక వాటిని నిరసిస్తూ తీసివేస్తూ ఏ వ్యామోహంలోపడి కొట్టుకుపోతున్నాము? ఇలాంటి ప్రశ్నలెన్నింటికో ఈ చిత్రం సమర్థవంతంగా బదులుపలుకుతుంది.

అంతేకాదు, మరెన్నో ప్రశ్నలకుకూడా ఈచిత్రం చక్కటి సమాధానమివ్వగలదు. నటుడంటే ఎవరు? ఉత్తమనటనకు ప్రమాణాలు నటసామ్రాట్, నటరత్న ఇత్యాది బిరుదులా? లేక నటునికిగల సత్తా, చిత్తశుద్ధి, ప్రతిభా వగైరాలా? పాత్రలో రాణించడానికి, జీవించడానికి, లీనమైపోవడానికి లేదాఏమిటి? ఇటీవలికాలంలో ఆ మాడవదాన్ని మనం చూచిన గుర్తున్నదా?

—కొరవ 10వ పేజీలో



ఘంటసాల వర్ధంతి సందర్భంగా 11 తేది సినీ సంగీత దర్శకుడు పెండ్యాల నాగేశ్వరరావును సన్మానిస్తున్న 'సిహెచ్' సుబ్బారావు

## ప్రశ్నోత్తరావళి

బి. శ్రీమన్నారాయణ — ఆత్మకూరు

ప్ర: 'ఏకంతస్థులమేడ' చిత్రంలో నటించిన సుజాత అడ్రస్....?

జ: 17, హిందీప్రచారసభస్ట్రీట్, టి.నగర్ మద్రాసు-17

ఏ. వీరయ్య — నెల్లూరు

ప్ర: 'శంకరాభరణం' హిట్ అవుతుందని ముందుగా చిత్రపరిశ్రమలో ఎవరైనా ఊహించారా?

జ: మనసులో ఊహించిన వాళ్ళు బయటికిమాత్రం హిట్‌కాదనే (అందుకు నిర్మాత దర్శకుడు కూడా) అనుకున్నారు. భయపడ్డారు కూడా.

—కొరవ 10వ పేజీలో

సాదాకథకు, అసాధారణ రూపకల్పన

# ది గోట్స్ హార్న్

మనచిర్మాతలకు ప్రేక్షకులపట్ల కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. వ్యాపార ధోరణిలో తప్ప ఇంకేరకంగా చిత్రంతీసినా ప్రేక్షకులు చూడరని వారు వాపోతుంటారు. అందుకు తగ్గట్టే రకరకాల 'రాముడు' లను ఉత్పత్తిచేసి దేశంమీదకు తోలుతుంటారు. ఇది దురభిప్రాయమే తప్ప, సరైన అభిప్రాయం కాదని ఇదివరకే చాలాసార్లు నిరూపణ అయిందని పిస్తుంది. 'వస్తువు' ఎంత చిన్నదైనా దర్శకుడు చెప్పవలసినరీతిలో చెప్పగలిగితే

మధు

ప్రేక్షకులు అందులోని గొప్పతనాన్ని సులభంగా గ్రహిస్తారు; ఆదరిస్తారు.

ఇటీవల 'ప్రొ ఫెర్మ్' ప్రదర్శించిన 'ది గోట్స్ హార్న్'చిత్రం ఈ వాస్తవాన్ని రుజువుచేస్తుంది. పదిహేడవ శతాబ్దపు కథ ఆధారంగా తీసిన చిత్రం ఇది. ఒకసామాన్యుడు తన కుటుంబానికి జరిగిన అన్యాయానికి, భూస్వాములమీద కక్ష సాధింపు చేయడమే ఈ చిత్రం.

'దిస్ పిక్చర్ స్టార్ట్స్ విత్ యువర్ యార్ట్ ఆఫ్ బ్లడ్ షెడ్' అని దర్శకుడు చిత్రం ప్రారంభిస్తాడు. అక్కడి నుంచి 'పగ' అనే రెండక్షరాల పదం, ఎట్లా మొలకెత్తింది. ఎట్లా పరిణామం చెందింది చెప్పుకుంటూ పోతాడు. ఇందుకుగాను అతడు సృష్టించిన పాత్రలు - ఇవాన్, మేరియా.

ఇవాన్ మేకలు మేపుకొని జీవించే ఒక సామాన్యుడు. మేరియా అతని ముద్దుల కూతురు. ఒకరోజు బిడుగురు టర్కిష్ భూస్వాములు ఇవాన్ భార్యను శీలభంగం చేస్తారు; ఆమె ఆ రాత్రుస్వానికి బలైపోతుంది. ఈ దుర్ఘటన ఇవాన్‌లో పశ్చిమ కారాగ్ని రగుల్కొల్పుతుంది. అతను తన ఇంటిని తగులబెట్టి, కూతురుతో సహా కొండలమీదకు వెళ్ళిపోతాడు.

అక్కడ, ఇవాన్ తన కూతురును పురుషుడిగా పెంచుతాడు. ఆమెను స్త్రీత్వానికి దూరంచేయాలని అతని ఆరాటం. అందుకు తగ్గట్టే ఆమెజుట్టు కత్తిరించి, యుద్ధవిద్యల్లో స్వయంగా శిక్షణ ఇస్తాడు.

ఇవాన్ దృష్టిలో మేరియా స్త్రీకాదు. ఒక పురుష స్నేహితుడిగా ఆమెను భావిస్తాడు. ఇద్దరూ కలిసి స్నానం చేసేటప్పుడు, ఎదిగిన ఆమెగుండెలమీద గుడ్డ చెరిగినా, అతనిలో చలనం పుండదు. ఈ సంఘటనే, ఇవాన్‌దృష్టిలో మేరియాకున్న స్థానానికి గుర్తు.

ఇవాన్ మనస్సులో పగతప్ప మరేమీ లేదు; కానీ స్త్రీకి సహజమైన కారుణ్య హృదయం, మానవత్వం మేరియాలో దండిగా వున్నాయి. అందువల్లనే తొలి భూస్వామిని మట్టుబెట్టడంలో మేరియా బెదిరిపోతుంది; ఇవాన్ అతడిని చంపుతాడు. అయితే తర్వాత, తర్వాత పగతీర్చుకోవడంలో ఇద్దరూ బలంగా పనిచేస్తారు.

—కొరవ 11వ పేజీలో


### ప్రశ్నోత్తరావళి

ప్రశ్నోత్తరావళి శీర్షికను ఈ వారంనుంచి పునఃప్రారంభిస్తున్నాం. పాఠకులు తమ ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

విజయమ్
10, Madle, 1st Street
Madras - 600 017


టాటా (TATA AGRICO) ఎగ్రికో

నాణ్యతకు నికరమైన గుర్తు



ఎంతో నమ్మదగిన మీరు కొనగలిగే పనిముట్లు

ఎగ్రికో

టాటా స్టీల్‌వారి ఒక విభాగం.
(నాణ్యమైన పారలు, షావెల్స్, గడ్డపారలు, పిక్‌ఏక్స్‌లు)
ఈ పెద్ద సమ్మెటలు తయారు చేసేవారు.

మీకు కావలసిన వాటికై యీ దిగువ చిరునామాకు వ్రాయండి:
ది డివిజనల్ మేనేజర్, ది టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్
ఎగ్రికో, జమ్‌షెడ్‌పూర్ 831 009

[illegible]
రిజిస్టర్డ్ ఎగ్రికో డీలర్ల వద్దనే కొనండి.

